ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సోమవారం 10-12-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

పత్రిక చందా వివరం

సంవత్సరానికి	...	28 00
అర్ధ సంవత్సరానికి	...	14 00
మూడు నెలలకు	...	7 00
నెల చందా	...	2 50
విడిప్రతి	...	7
ఆదివారపు విడిప్రతి	...	12

(తపాలాకు సుంకము కలిపి చందాలు కట్టవలెను)

LIFCO, Madras-17: M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches and Higginbothams, Mount Road, Madras-2 & Railway Stalls.

భారత ప్రభుత్వం కోర్కెలు 'లజ్జావిహీనమ'ని చైనా దుర్వినియోగ

సెప్టెంబర్ 8కిపూర్వంస్థాపరాలకు మరలిపోయేందుకు తిరస్కృతి

తమ ప్రతిపాదనలకు ఒప్పుకున్నట్లయితేనే పరిష్కారం సాధ్యమని పెకింగ్ బెదరింపు

పెకింగ్, డిసెంబరు 9:

భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని అంతమొందించేందుకై భారత్ ప్రతిపాదించిన "లజ్జావిహీనమైన కోర్కెలు ఏమాత్రం అంగీకారయోగ్యం కావు"వని చైనా విదేశాంగశాఖ ప్రకటించింది. తాము చేసిన ప్రతిపాదనలే సమాధానసాధనకు ఉత్తమ ప్రాతిపదిక అనికూడా పేర్కొన్నది.

గత సెప్టెంబర్ ఎనిమిదవతేదీకి ముందు స్థావరాలకు చైనాదళాలు తరలిపోతేనే సంప్రతింపులు ప్రారంభమౌతాయని భారత్ పట్టుబట్టడం పరిహద్దు సంఘర్షణల సమస్యపై చర్చించుటకు అవకాశమివ్వకపోవడమేనని చైనా విదేశాంగశాఖ పేర్కొన్నది.

కిందటినెల భారత ప్రతినిధి చేసిన ప్రకటనలపై చైనా విదేశాంగశాఖ ప్రతినిధివ్యాఖ్యలు పేరిట 4 పేజీపదములు గల దీర్ఘప్రకటనను నిన్న పుదయం విలేకరులకు అందజేశారు.

1959 నవంబర్ ఏడవతేదీ అధీన రేఖకు ఉత్తరభాగాన 20 కిలోమీటర్లు వెనుకకు తరలిపోయి పోరు సద్దుమణగాలని చైనా ప్రతిపాదనపై [illegible] ప్రకటనలో విలేకరులు తమ ప్రశ్నలు సంధించారు. సరిహద్దు సంఘర్షణలు సంప్రతింపులతో ఉపశమించేదనుకోవడం పొరపాటేనని చైనా ప్రకటన పేర్కొన్నది. 1959 అక్టోబర్ ఏడవతేదీ అధీనరేఖ అనాదాంపేన అధికారపడి వుంటుందని కునిచితం చేసిందికూడా.

భారత్ ఉగ్రరూపం దాల్చుటకు

చైనా తనంతకతానుగా పోరు విరమించడానికి, సైన్యాలను ఉపసంహరించడానికి 17 కోటలకు తీసుకోవలసిన చర్యలు ప్రకటించినా భారత్‌నుంచి సముఖత కానరాలేదని చైనా విదేశాంగశాఖ విమర్శించింది. సరిహద్దు వివాదం చరిత్రను సమీక్షించి తన వైఖరికి పునర్జీవనం చేకూర్చింది కాని అణుమాత్రమైనా మారికాలేదు.

సైగా భారత్ వైఖరిలో దురహంకారమూ, రెచ్చగొట్టే గుణము, సామ్రాజ్య విస్తరణకాంక్ష కన్పిస్తున్నవని విదేశాంగశాఖ విమర్శించింది కూడా.

ఆయుధబలాన్ని గుడ్డిగా నమ్మకోవద్దని భారత్‌కు హెచ్చరించింది.

"చైనా భారత్ సరిహద్దు వివాదం సామరస్యతకు చిహ్నమైన పరిష్కరించదగినదికాదు. విదేశాలనుంచి ఇంకా ఆయుధాలు భారత్‌కు చేరితే సామరస్య బలంతో సమస్యను పరిష్కరించజాలరు" అని పెకింగ్ ప్రకటన విశదపరిచింది.

చైనా సేనల ఉపసంహరణ

పెకింగ్ వివరణ

పారిస్, డిసెంబరు 8: చైనా-భారత్ సరిహద్దు పొడవునా చైనా సరిహద్దు రక్షకుల ఉపసంహరణ సాగుతూనే వున్నదని చైనా రక్షణ శాఖ నేడు పెకింగ్‌లో ప్రకటన చేసింది. లేహ్‌కు కొత్త స్థావరాలకు చేరుతోగలరని తెలిపింది.

తూర్పురంగంలో తించియాన్ నదికి ఉత్తరాన గల ప్రాంతంలో వున్న చైనీకులు లోయ, తోలాంగ్ వంతెన, బోండిలా, గూపు, తదితర స్థావరాల వైపు తిరిగిపోతారు. పెంచియుంగ్ వద్ద వున్నవారు వలాంగ్‌కు, ఇంకా ఉత్తరానికి పోతారు. లడఖ్‌లో పరిగాస్, జెంపోక్, రాటో, తదితర పోస్టుమంచి, చిప్‌చాప్‌నదికి ఉత్తరాన గల పాలను చౌకీలనుంచి చైనీకులు వెనక్కి పోతారు." అని వివరించింది.

గవర్నరు పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 8: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. యశ్వంత్ రావ్‌కి విశాఖపట్నం పర్యటన నుండి సెంబరు 11 న నేడీన తిరిగి వస్తారు.

వదంతులను వినవద్దు వదంతులను వ్యాప్తి చేయవద్దు

కిలకిత్తాకు విమాన దాడి హెచ్చరిక

కలకత్తా, డిసెంబరు 9: స్వాతంత్ర్యం సిద్ధించిన పిదప మొదటిసారిగా నేడు నగరంలో విమాన దాడి హెచ్చరిక సైరన్లు వినిపించాయి. పరీక్షార్థం కిటికీ పుపయోగించారు. ఇలా 16 సైరన్లు మ్రోగాయి. అన్నీ పోలీసు నేమన్నవద్ద అమర్చారు. ఉదయం 10 గంటలకు వినిపించినవి. అరగంటయ్యాక ఆగిపోయాయి.

ఈ స్వాతంత్ర్య పరిచయంలేని జవం తమ్ముండ్లు బాల్కనీలలో మూగారు. మ్రోగేటు మాత్రం పోలీసు శాఖ ఎదుట నిలబడి చూశారు.

పారరక్షణ విభాగం కంట్రోలరు శ్రీ పి. కె. సేన్ టీవీని పరీక్షించారు. విలేకరులతో మాట్లాడుతూ మరికొన్ని కేంద్రాలలో సైరన్లు అమర్చబడగలవని తెలిపారు.

గూఢచారుల శిక్షణ

టిబెట్‌లో చైనాచే పాఠశాలల నిర్వహణ

గాంగ్టక్, డిసెంబరు 8: హిమాలయ ప్రాంతం అంతటా పనిచేయటానికి తిరిగివచ్చిన గూఢచారులకు శిక్షణ యిచ్చేనిమిత్తం చైనీయులు టిబెట్‌లో రెండు పాఠశాలలను ప్రారంభించారని అజ్ఞాత టిబెటన్ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

హిమాలయాలకు దక్షిణంగానుగల కీలక ప్రాంతంలో పనిచేయటానికి చైనీయులు, అనేకమంది టిబెటీలకు, శిక్షణ నివ్వడం కిటికీయిచ్చినట్లు బూ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సాలీనా ఆదాయం వృద్ధి

ఎనిమిదేళ్లలో 78 కోట్లు 62 లక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 9:

ఆంధ్రప్రదేశ్ వార్షిక ఆదాయం 1952-53 నుండి 1960-61మధ్య బాగా వృద్ధిఅయినట్లు అధికారుల అంచనాలవలన తెలుస్తున్నది. శాసనసభాసభ్యులకు ప్రభుత్వము అందజేసిన ఒక పత్రముద్వారా ఈ ఎనిమిది సంవత్సరాలలో రాష్ట్ర ఆదాయము వివిధ పద్దులక్రింద ఈవిధముగా పెరిగింది.

పద్దు	1952-53 రూ. లక్షల్లో	1960-61 రూ. లక్షల్లో
1. (ఎ) వ్యవసాయం, పశుగణాభివృద్ధి అనుబంధం	40,108.59	52,944.64
(బి) మత్స్యశాఖ	297.97	1,176.38
(సి) అడవులు	159.93	338.13
మొత్తం (1)	40,567.49	54,459.15
2. (ఎ) గనులు	490.95	709.83
(బి) ఫ్యాక్టరీలు	1,340.17	3,119.32
(సి) చిన్న పరిశ్రమలు, కృషి	4,231.18	5,434.73
మొత్తం (2)	6,062.30	9,263.88
3. (ఎ) తపాలా, తపాలా, టెలిఫోన్	359.60	702.32
(బి) రైల్వేలు	706.34	1291.41
(సి) బ్యాంకింగ్, ఇన్సూరెన్స్	299.15	593.08
(డి) ఇతర వాణిజ్యము, రవాణా	9,871.97	13847.09
మొత్తం	11,237.06	16440.90
4. (ఎ) వృత్తులు, వరద మొదలగునవి	5,590.25	7,781.07
(బి) గృహసేవలు	440.62	620.00
(సి) ప్రభుత్వ సేవలు	4,351.81	8,611.04
(డి) గృహఆస్తి	2,342.41	3495.19
మొత్తం (4)	12,725.09	20,587.30
ప్రస్తుతపు ధరలలో మొత్తం రాష్ట్రఆదాయం	70,590.94	1,00,751.23
ప్రతిర్ష ఆదాయం	221.91	282.61

మద్యనిషేధం రద్దు కారాదు

ఆచార్య భావే విజ్ఞప్తి

అలీగఢ్ (యు. పి.), డిసెంబరు 8.

మద్యనిషేధం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించుకున్న విధానానికి కట్టుబడి ఉండాలని ఆచార్య వినోబాభావే విజ్ఞప్తి చేశారు.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల మద్య నిషేధం విషయంలో అనుసరిస్తున్న అనిశ్చిత ధోరణిని గురించి నిన్న [illegible] ప్రసంగించారు. [illegible] నిర్మూలించడానికి ప్రయత్నించండి. మేమ్మల్ని ఆ గురులవాటు నిర్మూలించడానికి పూనుకున్న ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించుకున్న విధానానికి కట్టుబడి ఉండాలని ఆచార్య వినోబాభావే విజ్ఞప్తి చేశారు.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిషేధం విషయంలో అనుసరిస్తున్న అనిశ్చిత ధోరణిని గురించి నిన్న [illegible] ప్రసంగించారు. [illegible]

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు పి. డబ్ల్యు. డి., హైవేస్, రైల్వేలు మరియు మ్యునిసిపాలిటీలలోను రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి సూపరింటెండింగు ఇంజనీరు, ఎపిఎస్ ఆర్ టిసి, ముషీరాబాద్, హైదరాబాద్ వారిచేత వేరు వేరు కవర్లలో సీలువేసిన టెండర్లను అతని ఆఫీసునందు 28-12-62 వ తేదీ మ॥ 3 గంటలవరకు అందుకొనబడి, అదే దినము మ॥ 3-30 గంటలకు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు రకము	టెండరు షెడ్యూలు ఖరీదు	కొత్తగా కలిపిన పనుల షెడ్యూలు ఎర్నెస్టు సొమ్ము	టెండరు షెడ్యూలు పరిశీలన తేదీ
			రు.	రు.	
1.	ఆదోని బస్ డిపో (కర్నూలు జిల్లా) వద్ద కొన్ని అయిటము పనుల నిర్మాణము	కె2	5-10	1154	14-12-62
2.	ఎమ్మిగనూర్ బస్ డిపో వద్ద కొన్ని అయిటము పనుల నిర్మాణము	కె2	5-10	838	—do—
3.	గుంటూరులో బస్ స్టేషన్ మరియు డిపో ఆఫీసులు, ఇన్‌స్పెక్టరింగ్ ఆఫీసర్లకు రెస్ట్ రూంల్తో నిర్మాణం	కె2	5-10	1888	—do—

టెండరు షెడ్యూళ్ళకై రు. 5-10 రొకముగానాని లేక మునియార్డరు ద్వారాగాని సూపరింటెండింగు ఇంజనీరు, హైదరాబాదు, లేక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎపిఎస్ ఆర్ టిసి, గుంటూరువారివద్ద ఏపని చేయు దినములలో పైపని వెలించి పొందవచ్చును. డ్రాయింగులకు, సూపరింటెండింగు ఇంజనీరు, ఎపిఎస్ ఆర్ టిసి, ముషీరాబాద్, హైదరాబాదు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎపిఆర్ టిసి, గుంటూరువారి ఆఫీసులవద్ద ఆఫీసుగంటలలో తనిఖీ చూచుకొనవచ్చును. ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు చేయని టెండర్లు నిరాకరించబడును.

హైదరాబాద్ 4-12-62

సం. వి. సూర్యప్రకాశరావు, సూపరింటెండింగు ఇంజనీరు.

కావలెను

నం. 1786—చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, బలిమెలడాం ప్రాజెక్టు, బలిమెల పి.హెచ్. కాలనీ పోస్టు, మల్లన్నగిరి (కోరాపుట్), ఒరిస్సా, ఆఫీసులోని దిగువ తెలిపిన ఖాళీలలో వాటికెదురుగా తెలిపిన జీతం స్కేలుమీద పనిచేయగోరు వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. రాష్ట్రప్రభుత్వముచేత అంగీకరించబడిన మామూలు కరవుబత్తెము మరియు ఎప్పటికప్పుడు ఇతర అలవెన్సులు ఇవ్వబడును.

2. ఈ ఉద్యోగాలు తాత్కాలికమైనవి. వీనిని ఏకారణము తెలుపకయే ఎప్పటికైనను తీసివేయబడును. కాని ఇగ్రప్రక్కలవారును 15 దినములనోటీసు లేక 15 దినముల జీతము ఇవ్వవలెను.

3. ఇంటర్వ్యూకు వచ్చు అభ్యర్థులు ఒరిజనలు సర్టిఫికేట్లు, పెన్షనెరీ యల్సు మరియు ఎంప్లాయిమెంటు రిజిస్ట్రేషన్ కార్డులను తీసికొనిరావలెను. ఈ ఇంటర్వ్యూ దిగువ సంతకపుదారునిచేత తేదీ 17-12-62 ఉ॥ 11 గంటలకు జరుగును.

4. వయోపరిమితి (ప్రభుత్వసర్వీసులో నున్నవారుగాక ఇతరులు) తేదీ 1-1-63 వ 18 సంలకు మించియు 25 సం॥ లకు తక్కువగ నుండవలెను. షెడ్యూళ్లకు కులము/తెగల అభ్యర్థులకు అయిదేండ్లు సడలింపు చూపబడును.

5. దరఖాస్తులు తేదీ 14-12-62 లోగా దిగువసంతకపుదారునికి పంపవలెను. ఇదివరకే ప్రభుత్వసర్వీసులో నున్నవారు తమ అధికారులద్వారా దరఖాస్తుచేయవలెను.

ఇంటర్వ్యూకై ఎట్టిప్రయాణపు అలవెన్సు లివ్వబడవు.

క్ర. నెం.	పని పేరు	ఖాళీల సంఖ్య	కావలసిన అర్హతలు	జీతం స్కేలు రు.
1.	టైపోగ్రాఫర్ గ్రేడ్ I	ఒకటి	మెట్రిక్యులేషన్, షార్టు హాండులో కనీసము 120 అక్షరముల వేగమును, టైపు రైటింగులో 40 అక్షరాల వేగము పొందియుండాలి	185-10-235-15-250-ఇబి-15-325
2.	టైపోగ్రాఫర్ గ్రేడ్ II	రెండు	మెట్రిక్యులేషన్, షార్టు హాండులో నిమిషానికి కనీసము 100 అక్షరాల వేగము టైపు రైటింగులో 40 అక్షరాల వేగం పొందియుండాలి	145-5-165-6-195
3.	టైపిస్టు గ్రేడ్ III	రెండు	మెట్రిక్యులేషన్, కనీసము టైపు రైటింగులో నిమిషానికి 40 అక్షరాల వేగము పొందియుండాలి	115-5-130-6-160
4.	టైపిస్టులు	రెండు	మెట్రిక్యులేషన్, కనీసము టైపు రైటింగులో నిమిషానికి 40 అక్షరాల వేగము పొందియుండాలి	80-3-110-ఇబి-3-116-4-120-5-135 (ప్రారంభ జీతం 95/-)

చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, బలిమెలడాం ప్రాజెక్టు.

ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ

కమిషనరు వారి కార్యాలయము, హైదరాబాద్

నోటీసు దరఖాస్తు నెం. M.A. 43/62 - C3, తేది 1-12-62

ఆంధ్రాలు హిందూ దేవాదాయ, ధర్మాదాయసంస్థల చట్టము అక్టు 19 ఆఫ్ 1951 లోని 29(1) నిబంధన ప్రకారము నోటీసు.

కర్నూలు జిల్లా, పత్తికొండతాలూకా, పెరవలి గ్రామములోని శ్రీ రంగనాథస్వామివారి దేవస్థానము, ట్రస్టుబోర్డు చేర్మన్ సదరు దేవస్థానమునకు చెంది, క్రింద వివరింపబడిన యు. 291-54 ట్లు గల భూమిని పెరవలి, రంగనాథస్వామి కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీకి లిమిటెడ్, పెరవలి వారికి పట్టములోని సెక్ 5 క్రింది 29(1) క్రింది సాలు ఒకటికి యకరా ఒకటికి రు.15 వంతున, 1372 ఫసలీనుండి 1391 ఫసలీవరకు 20 యేండ్ల కాలము యిజారాకు ఇవ్వబోవుటకై ఉత్తర్వులు అయినదనుటకు ఆక్షేపణలను, అభ్యంతరములకు గాను 10-1-63 తేదీని గాని లేక అంతకుముందుగా గాని పై కార్యాలయమునకు చేరునట్లు పంపగోరడమైనది.

షెడ్యూలు

ఎ) చేయదలచిన వ్యవహారముయొక్క వివరములు : పెరవలి రంగనాథస్వామి కో-ఆపరేటివ్ దేవస్థానం భూములు యు॥ 291-54ట్లు సాలుకు, యకరాకు రు. 15 వంతున 20 యేండ్ల కాలము యిజారాకు యిచ్చుట.

బి) పై వ్యవహారమునకు చెందిన భూమియొక్క సరియైన వివరములు, సర్వే నెంబర్లు, విస్తీర్ణము వగైరాలున్నూ, మునిసిపాలిటీలు మరియు మద్రాసునీటి హద్దులలో వున్నయెడలగాని, ఇతర గ్రామములోనున్నగాని వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా వివరములు—

గ్రామం	టి.డి. నెం.	సర్వే నెం.	విస్తీర్ణం యు॥ సెం॥	పల్లం/మెరక
పెరవలి	1058	148	23-60	మెరక
పత్తికొండ తాలూకా	,,	152ఎ.1	10-00 (యు55-57ట్లులో)	,,
	,,	152బి.2	37-00 (యు100-50ట్లులో)	,,
	,,	182ఎ.	91-78	,,
	,,	182బి.	99-90	,,
	,,	192	10-69	,,
	,,	199	9-23	,,
	,,	339ఎ.2	1-10	,,
	,,	369	4-93	,,
	,,	577-2	3-31	,,
			మొత్తం 291-54	

(సి) పై వ్యవహారము విక్రయమునకైనచో రాగల సుమారు మొత్తము : సాలుకు, యకరాకు రు. 15 వంతున.

కమిషనరు.

కుట్టుపని గ్రంథములు

ఇంటింటా కుట్టుపని నేర్చి మీ పొట్టు ఆదాచేయండి. అందరూ నేర్చుకోండి. రు.5, చెలాయింపు రు. 3—50, కత్తిరింపు రు 1, రహస్యబోధిని 62 న.పై. ఈ 4 తెలుగు, ఇం.పి. అదనం బి. పుష్పారావు చౌదరి, మోపర్రు, తెనాలి తా॥

కావలెను

మా వెన్సస్ గడియారములకు మంచి కమిషన్ పద్ధతిగాని ఆర్డరు పాందుటకై ఎకౌంట్లు, సేల్సుమెన్ కావలెను. కోట్ లాగునకు, వివరములకు వ్రాయండి.

VENICE WATCH SERVICE
PBNo.3623, Girgaum, Bombay4

సెంట్రల్ ఎక్సైజ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం హైదరాబాద్ ఎ. పి.

నోటీసు

ఈ క్రింద తెలిపిన విదేశ తయారు సామగ్రి. మూడు జాజికాయ చెక్కల పెట్టెలలో, ఎవర్ రెడీ బ్యాటరీలని వ్రాయబడి, విజయవాడనుండి హవాలాకు L. T. 337514/13-9-62 నుండి ఇన్‌వాయిస్ క్రింద ఆర్. కృష్ణమూర్తి పేరున బుక్కు కాబడి, 19-9-62 తేదీన మద్రాసు—హవాలా మెయిల్ లో లోడ్ చేయబడి, యెవరిచేత క్లెయిము చేయబడనందున, డిప్యూటీ సూపరింటెండెంటు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజు, ఎం. ఓ. ఆర్. II విజయవాడ వారిచే స్వాధీనపర్చుకొనబడినదనియు,

సదరు సరకు డ్యూటీ వేయదగినదని యు, వానిని ఇండియాలోకి దిగుమతి చేయుట 1947 సం॥ ఇంపోర్టు (కంట్రోలు) చట్టము ప్రకారమున్న, తరువాత నోటిఫికేషనుల ప్రకారమున్న, 1878, సీక్షన్ 167 చట్టములోని సెక్షన్ 19 ప్రకారమున్ను నిషేధింపబడినదనియు

ఆర్. కృష్ణమూర్తిగాని, సదరు సరకు మీద ఆసక్తి గలవారుగాని సదరు సరకులో దిగుమతి చేసికొనుటకు అధికారము గల పత్రములు దాఖలర్చి, క్లెయిము చేయుటకు యింతవరకు రాలేదనియు,

శ్రీ ఆర్. కృష్ణమూర్తిగాని, యీ సరకుమీద ఆసక్తి గల మరెవరుగాని, యీ నోటీసు ప్రకటింపబడిన పదిదినములలోగా సదరు సరకు 1878 సీక్షన్ 167(8) సెక్షన్ ప్రకారము, ప్రభుత్వము యేల స్వాధీనపరచుకోవరాదో, హైదరాబాదు సెంట్రల్ ఎక్సైజు కలెక్టరుగారికి విన్నవిందు కొనవలసినదనియు, అట్లు చేయనంతట, సదరుసరకును ప్రభుత్వము స్వాధీనపర్చుకొనగలదనియు తెలుపబడినది.

సరకుల వివరము

ఆస్ట్రియాలో తయారైన 2635 మెకానికల్ లైటర్స్ ఇంజిన్—ట్రిప్లెక్స్ జూనియర్.

(వి. వి. గ్యాన్),
DA-457(3)/62 డిప్యూటీ కలెక్టరు

భారత ప్రభుత్వ ముద్రణాలయం

(ఫోటోలితోయింగ్), న్యూఢిల్లీ

దిగువ తెలిపిన ఖాళీలకు జనరల్ మేనేజరుగారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. అసిస్టెంటు ఆర్టిస్ట్ రీటచర్-3 (ఒకఖాళీ శాశ్వతము మరియు రెండు తాత్కాలికము) జీతం రు. 250-10-290-15-380. అర్హతలు : ఫైన్/కమర్షియల్ ఆర్ట్సులో డిప్లొమాలో గూడ్ కిటచ్చింగులో అనుభవము లేక లైటోగ్రాఫిక్ ఆర్టిస్ట్ అనుభవము.

2. కేమరామెన్-1 (శాశ్వతము) జీతం రు. 210-10-290-15-320 ఇబి-15-425. అర్హతలు : మెట్రిక్యులేటుగా వుండి, గుర్తింపబడిన ప్రింటింగు టెక్నాలజీ సంస్థలో గ్రేడ్ సర్టిఫికేట్ పొంది యుండవలెను. ప్రొసెస్ కేమరా పనిలో కనీసము 5 సం॥ ల అనుభవము వుండవలెను.

3. జూనియర్ ఆర్టిస్ట్-1 (తాత్కాలికము) జీతం రు. 250-10-290-15-380. అర్హతలు : ఫైన్/మర్షియల్ ఆర్ట్సులో డిప్లొమా హోల్డర్.

4. హిలియో ఆపరేటర్-2 (తాత్కాలికము) జీతం : రు. 150-5-175-6-205 —ఇ బి— 7-240-8-280. అర్హతలు : VIII వ స్టాండర్డులో గుర్తింపబడిన ప్రింటింగ్ టెక్నాలజీ సంస్థలో గ్రేడ్ సర్టిఫికేట్ పొందివుండవలెను. కనీసము 5 సం॥ ప్రత్యక్షానుభవముండవలెను.

5. అసిస్టెంటు లేఅవుటు ఆర్టిస్టు-1 (తాత్కాలికము) జీతం రు. 250-10-290-15-380. అర్హతలు : ఫైన్/కమర్షియల్ ఆర్ట్సులో డిప్లొమా వుండవలెను.

సీరియల్ నెం. 1 మరియు 2 లకు శాశ్వతఖాళీలు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రిజర్వుచేయబడును. ఇతరులైనవి రిజర్వుకానివి. తాత్కాలిక ఖాళీలు 1963 ఫిబ్రవరి 28 తేదివరకు అనుమతించబడి యున్నవి. అతర్వాత పొడిగింపబడవచ్చును.

వయస్సు : సీరియల్ నెం. 1-4 కు 18 మొదలు 25 సం॥ లును, సీరియల్ నెం. 5 కు 25 మొదలు 30 సం॥ ల తగినటువంటివారికి సడలింపులు గలవు. షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులకు వయోపరిమితి అయిదేండ్లకు సడలింపు చూపబడును. కోరబడిన అర్హతలు గల వారు జనరల్ మేనేజరుగారికి 1962 డిసెంబర్ 15 తేదీలోగా దరఖాస్తులు చేయవలెను. ప్రభుత్వ ఉద్యోగులు తమ అధికారులద్వారా దరఖాస్తు చేయాలి.

DA-938(5)/62

నాల్గుసార్లు మరణించి నాల్గుసార్లు ప్రాణం

నోబెల్ బహుమతిపొందిన శాస్త్రజ్ఞుని రష్యన్ వైద్యులు రక్షించిన పద్ధతి

న్యూయార్క్, డిసెంబరు 8: 1962 లో భౌతిక శాస్త్రానికి నోబెల్ బహుమతిని అందుకున్న ప్రఖ్యాత రష్యన్ శాస్త్రజ్ఞుడు, డా॥ లాండవ్ 4 సార్లు చనిపోయి బ్రతికారు. వారికి నాలుగుసార్లు గుండె ఆగిపోయినప్పుడు రష్యన్ వైద్యులు ఒక గొట్టం ద్వారా వారికి శ్వాస ప్రక్రియను కావించారు. తర్వాత తాను మామూలుగా ఊపిరి తీయటం నేర్చుకున్నారు.

ఈ కేసు వివరాలు "సద్యః ప్రపంచ వార్తలు" తాజా సంచికలో నివేదించబడ్డాయి.

జనవరి 7 వ తేదీన డా॥ లాండావ్ మాస్కోలో తీవ్రమైనకారు ప్రమాదానికి లోనయ్యారు. తీవ్రంగా బ్రతికి బైటపడ్డారే గాని ప్రమాదకరమైన గాయాలెన్నో తగిలాయి. మస్తిష్కం చితిపోయింది. మెదడుకు గట్టి దెబ్బ తగిలింది. ఎముకలు విరిగాయి, వక్షస్థలంలో చిల్లుపడింది. ఎడమ చేతికి పూర్తిగా పక్షవాతం వచ్చింది, కుడి చేతికి, రెండుకాళ్ళకు కొంతభాగం మేరకు పక్షవాతం వచ్చింది, రక్తప్రవాహానికి, శ్వాసప్రక్రియకు ఇబ్బంది ఏర్పడింది.

ఆరాత్రి వైద్యనిపుణులు వారిమస్తిష్కానికి తెలంగి అందులో రాయనికయారీయాను ప్రవేశపెట్టారు. ఆక్సిజనేటర్ సహాయంతో కృత్రిమశ్వాస వారికి ప్రాణవాయువు నందించారు. మామూలుగా ఆహారం యివ్వటానికి వీలులేక పోయినందున ముక్కుద్వారా లోనికి ద్రవరూప ఆహారాన్ని పంపారు.

వారి శరీర ఉష్ణోగ్రత 107° కు హెచ్చింది. ఎంటిబయోటిక్స్, ప్రత్యేక మందులు వాడినప్పటికీ ఎప్పుడో కాని 104° కు పడిపోదు. విరిగిన ఎముకలను మామూలు పద్ధతుల ద్వారా అతికటానికి వీలులేనంతగా వారి శరీరమంతా చిదిగిపోయింది.

ప్రమాదం జరిగిన వాలుగోరోజున వారిగుండె ఆగిపోయింది.

వారి ఎడమచేతిగుండెలో నికి రక్తం పంపించి మందులను లోనికెక్కించటంతో మళ్లా వారి గుండె కొట్టుకున్నది.

7 వ రోజున, 9 వ రోజున, 11 వ రోజున వారు మళ్లా "మరణించారు" ఆ మూడుసార్లు వారి గుండె మళ్లా కొట్టుకునేట్టు చేశారు. 4.5 వారాల మధ్యకాలంలో విరిగిన ఎముకలు అతుక్కోవటం ప్రారంభించాయి. కాని వారికి మాట పడిపోయింది. ఎవరినీ గుర్తించలేక పోయారు.

ఈ విషయంలో సంప్రతింపులకు అంతర్జాతీయ నిపుణులు రప్పింపబడ్డారు. శస్త్రచికిత్స చేయవలసిన అవసరంలేదని వారన్నారు.

డా. లాండావ్ పన్నిహితస్నేహితుడైనకాయన వారి మంచంవద్ద కూర్చొని "నన్ను గుర్తుపడితే కళ్ళుమూసుకోండి" అన్నారు. డా. లాండావ్ తమ కనురెప్పలు క్రిందికివాల్చారు. దానిని నిపుణులు వారి మెదడుకు శస్త్రచికిత్స జరుపనవసరంలేదని నిశ్చయించారు.

7 వారాల తర్వాత వారికి ఊపిరితీయటంలో పొరబాటు నేర్పారు. తర్వాత మాటలు తిరిగిరావటానికి అవసరమైన ప్రత్యేక పరిస్థితులను సృష్టించారు. దానితో వారు చిన్న చిన్న పదాలు ఉచ్చరించగల్గారు. వారికి పూర్తిగా మాటలురావటానికి మరికొన్ని ప్రయోగాలు జరిపారు. కాని చాలాకాలం వరకు వారు తమ భావాలలేవీ మాటలలో చెప్పలేకపోయేవారు. కాని ఎవరైనా తమకిష్టమైన పద్యాలను చదవటం ప్రారంభిస్తే తడుముకోకుండా వారా పద్యాన్ని పూర్తిగా చేయగల్గేవారు.

జూలై మధ్యప్రాంతంనాటికి వారికి భౌతికశాస్త్రం గురించి మాట్లాడాలనే ఆసక్తి కల్గింది. వారి మేధస్సు, యోచనాశక్తి యథాప్రకారం పని చేస్తున్నాయని కాని వారి జ్ఞాపకశక్తి సన్నగిలినదిగా లేదని వైద్యులు భావిస్తున్నారు. అయితే తమ పరిస్థితిని వారు స్వయంగా గుర్తించగల్గటం ఒక సుగుణమని వైద్యులు భావిస్తున్నారు. తమకు అభిరూప పాత్రమైన సిద్ధాంతి పూర్వక భౌతికశాస్త్రంలో తిరిగి కృషి సాగించగోరుతున్నట్లు వారు చెబుతున్నారు—కాని పరిగా పని చేయటానికి తొమ్మిదికా సిద్ధంగా లేమనే విషయాన్ని వారు గమనించుకున్నారు.

"నన్ను గుర్తుపడితే కళ్ళుమూసుకోండి" అన్నారు. డా. లాండావ్ తమ కనురెప్పలు క్రిందికివాల్చారు. దానిని నిపుణులు వారి మెదడుకు శస్త్రచికిత్స జరుపనవసరంలేదని నిశ్చయించారు.

హైదరాబాద్-కరీంనగర్ రోడ్డుకు ఆటంకం

హైదరాబాద్, డిసెంబరు 8: కుమార్ పేట, చెరువుకు గండిపడినందున కుమార్ పేటవద్ద హైదరాబాద్—కరీంనగర్ రోడ్డు దెబ్బతిని నిన్న రాత్రి నుండి రాకపోకలకు ఆటంకము ఏర్పడింది.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 8: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అరవ వార్షికస్నాతకోత్సవము తిరుపతిలో 1962వ ఫిబ్రవరి 25 వ తేదీ సాయంత్రము 6 గంటలకు జరుగుతుంది.

ఆంధ్ర-మైసూరు క్రికెట్ మ్యాచ్

చివరి ఆంధ్ర బ్యాటింగు ఏ బి ము

గుంటూరు, డిసెంబరు 8: ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ. కె. కె. నంబియార్ నిన్న నిర్వహించిన కేరళ-ఆంధ్ర జాతీయ క్రికెట్ నడీగ మండలం పోటీకి ప్రారంభోత్సవం జరిపారు.

వారు బొమ్మ-బొరుసు వేయగా కేరళకు అనుకూలంగా పడింది. అయితే ఆ జట్టు ఆంధ్రను బ్యాటింగ్ ఆహ్వానించింది.

చివరి వికెట్టయినంటగా ఎస్. ఎస్. హుస్సేన్ (కెప్టెన్), డి. ఎ. ఎస్. మూర్తి 34 నిమిషాలలో 51 పరుగులు చేయడం, పద్మనాభం 43 పరుగులు కలుపగానే ఆంధ్ర 10.2 ఓవర్ లలో 53 పరుగులకు పరు వికెట్టు పడగొట్టడం నిన్నటి పోటీ ముఖ్యవిశేషాలు.

మొదటి రోజు ఆట పూర్తి అయ్యేటప్పటికి స్కోరు :

ఆంధ్ర: మొదటి ఇన్నింగ్స్-155.

కేరళ: మొదటి ఇన్నింగ్స్-ఒక వికెట్కు 21.

రెండు జట్ల ఆటగాళ్ళ వివరము:

ఆంధ్ర: ఎస్. ఎస్. హుస్సేన్ (కెప్టెన్) పద్మనాభం, కృష్ణమాచారి, రామ్. సుసాద్, శ్యామ్‌సుందర్, ఆర్. పటేల్, నజీరుద్దీన్, తిలుపు, రాణాప్రతాప్ గుప్త, ఎస్. పి. కుమార్, డి. ఎ. ఎస్. మూర్తి.

సహాయ ఆటగాడు: ఆర్. కె. ప్రసాద్.

కేరళ: భాస్కరి (కెప్టెన్), రవి అలన్, టి. కె. మాథ్, శేషప్పన్, సుగుణమోహన్, మోహన్, ఓదనకుట్టన్, ఐ. సి. వర్మ, పద్మనాభన్, ఎ. ఆర్. షెనాయ్, ఎన్. కె. రాజన్.

సహాయ ఆటగాడు: నేరుబాత్.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 8: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము డిసెంబరు 17 వ తేదీ ఉదయం 9 గంటలకు గాంధీభవనలో సమావేశ మవుతుంది.

జిల్లాల్లో రక్షణనిధి వసూళ్లు, వ్యవసాయ వ్యవహారాలను చర్చించుటకు గాను గోజా ఈ క్రింది తేదీలలో సా 6.30 గంటలకు గాంధీభవన్‌లో శాసనసభ్యులు, పరిషత్ సభ్యుల సమావేశాలు శ్రీ కొట్టి పాటి బ్రహ్మయ్య అధ్యక్షతన జరుగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఉపన్యసిస్తారు.

డిసెంబరు 11 : శ్రీకాకుళము, విశాఖపట్నం, తూర్పుగోదావరి.

డిసెంబరు 12 : పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు.

డిసెంబరు 13. నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు.

డిసెంబరు 14 : మహబూబ్‌నగర్, హైదరాబాద్, ఖమ్మం, వరంగల్లు, నల్గొండ.

డిసెంబరు 15 : మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ వరంగల్లు.

సర్వీస్ కమీషన్ ద్వారా వచ్చే అభ్యర్థులకే ప్రాధాన్యం

తాత్కాలిక ఉద్యోగుల తొలగింపు తప్పదని శాసనసభలో మంత్రి జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 8:—"సర్వీసు కమీషన్ ద్వారా నియమించబడిన అభ్యర్థులు వచ్చినపుడు తాత్కాలికంగా ఆ పదవులలో వుండిన గుమాస్తాల తొలగింపు తప్పదని, ఈ విషయంలో ప్రభుత్వం ఏమీ చేయబోదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శాసనసభలో నేడు శ్రీ ఎ. సర్వేశ్వరరావు, శ్రీ కె. యల్. నరసింహారావుల ప్రశ్నకు సమాధానంగా తెలిపినట్లు తెలుస్తోంది.

"సర్వీసు కమీషన్ ద్వారా ఎవరయినా వస్తే అప్పుడు తప్పక తాత్కాలిక గుమాస్తాలు తప్పకోవలసి వుంటుంది. దీర్ఘకాలం సేవానుభవం గలవారి ఉద్యోగాలు క్రమబద్ధంచేసి ఖాయపరచాలన్న కోర్కెను నేను ఆమోదించలేను. అయితే వీరిలో అర్హులైనవారికి సర్వీస్ కమీషన్ పరీక్షకు హాజరయ్యే వీలు కల్పించే నిమిత్తం వయస్సుకు సంబంధించిన నిబంధన సడలించవచ్చు."

"గవర్నమెంటు అభ్యర్థుల విషయంలో ప్రొబేషన్ కాలం ఏడాదే. అయితే ఆ ప్రొబేషన్ తృప్తికరంగా పూర్తి చేయగలిగిన పక్షంలోనే ఇంక్రిమెంటు అమలుపరిస్తాము. రెండేళ్లయితే, మొదటి వార్షిక ఇంక్రిమెంటు ఇస్తారు గాని రెండవ ఇంక్రిమెంటును మాత్రం ప్రొబేషన్ తృప్తికరంగా పూర్తి చేసినవే ఇస్తాము."

"10 (ఎ) (1) నిబంధన ప్రకారం నియమించబడిన అభ్యర్థులకు ప్రొబేషన్ అవసరంలేదు. ఎప్పుడయినా వారిని తొలగించవచ్చు. తృప్తికరంగా నిర్ణీత కాలం పనిచేసినమీదట ఇంక్రిమెంటు అనుమతిస్తారు. కనుక ఈపరిస్థితిదృష్ట్యా ఆదేశోత్తర్వు రెగ్యులర్ అభ్యర్థులకు వర్తింపజేసే ప్రసక్తిలేదు."

ఆకాశవాణి

మంగళవారం, డిసెంబరు 11

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమవివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 అన్నదాత బిజ్ఞానభాన: పశుగ్రాసాలు 7-40 భక్తి సంగీతం వాణీ థాకూర్ 8.15 హిం. వా. 8.30 విజయవాడ వలె 9 ప్రసారసమాప్తి.

మ॥ 11-40 ఉ. పాఠశాలలకు 12-10 (ఉర్దూ) పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమము సుగం సంగీత : కమలా దేవి దసశ్రీ: ఘజల్ 1.15 నూర్జహాన్ చేరం : తుమ్రీ 1-30 వాద్యగోష్ఠి 2 బిలె 2-10 ఉ. వా. 2-20 బిలె 2.30 ప్రసార సమాప్తి.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 సుగం సంగీత్ 6-30 వారవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 సాహిత్య సందిని 7-45 రేడియో వార్తావాహిని. 8 పుస్తకసమీక్ష 8-15 పరిషయపత్రం శ్రోతలతో రాలకు జవాబులు 8-30 క్షేత్రయ్యపదాలు: 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడ నుండి రిలే) 10 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం 11 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు).

8-00 ఎ వలె 9 00 ప్రసార సమాప్తి.

(42 02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 కె. విజయలక్ష్మి 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

6.00 ఎ వలె 6-15 (గామస్థుల రేడియో గోష్ఠి 7-15 (గామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 8-00 శాస్త్రీయ సంగీతం: డి. కె. పట్టమ్మాళ్ 8-15 ఎ వలె 9-15 సినిమా సంగీతము: వాద్యగోష్ఠి 8-30 ఎ వలె 11.00 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార సరంగిణి 6-45 భక్తిరంజని, వెంకటాద్రి స్వామి కీర్తనలు 7-15 సంగీత శిక్షణ 7-30 నేటి విశేషం 7.35 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ 8-15 హిం. వా 8-30 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉ. పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే) 12-10 గీతిమంజరి 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 1-00 పేరంటం, స్త్రీల కార్యక్రమం 1-30 రుక్మిణీ పాండురంగజన 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 (గామస్థుల రేడియో గోష్ఠి 7-15 (గామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యసందిని (హైదరాబాదు నుండి రిలే) 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే) 8-00 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్ 8-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8-45 ఫిల్మ్ సంగీతము 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 వివరణ 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాదు నుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-15 మంగళగానం 6-50 తుంబి స్పాపిలో కలో 7-00 వలె (గంథ పఠనము 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 ఉ. వా. 7-30 కెయిది కురిప్పుకలో 7.35 కె. ఆర్. గణపతి వేణువు 7-45 రేడియో కెయిదిమలర్ 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు న్యూఢిల్లీ, డిసెంబరు 8: దేశరక్షణనిధికి వసూళ్ళకు సమీపించి యువకరం మహారాష్ట్రకుమారి డా॥ కె. విజయాయిక్కడ నిర్వహించబోయే క్రికెట్ పోటీలో మన స్వదేశ ఆటగాళ్ళయిన సర్ డోన్వాల్ బ్రాడ్మన్, సర్ లియోనార్డ్ హట్టన్, ఇంగ్లండ్ కెప్టెన్ పీటర్ మే, కీత్ మిల్లర్ వంటి వారలు పాలొన్నే సూచనలు కనపడుతున్నవి.

(ప్రెసిడెంట్ ఎలెవన్‌కు, (ప్రధాని ఎలెవన్‌కు నాలుగు రోజులపాటు జరిగే క్రికెట్ పోటీలో పాల్గొనవలసిందని పై ఆటగాళ్ళు కోరబడుతున్నారు.

ఫిబ్రవరి మొదటివారంలో ఈ పోటీ జరుగనున్నవి, బంగారం గాంధ్రు కొన్నవారికి పెనిలియన్ టిక్కెట్లు యివ్వగలరని తెలుస్తున్నది.

హైదరాబాదు క్రికెట్ పోటీ

హైదరాబాద్, డిశం 8: గతరాత్రి కుంభవృష్టి పడి ఆటస్థలం దెబ్బతిన్నందున నేడు యిక్కడి (ఫతేమైదానంలో) హైదరాబాదు-శ్రీదాసు రంజీ ట్రోఫీ పోటీయ (క్రికెట్ నడీణమండలం పోటీ (ప్రారంభిమే కాలేదు.

డాంగే రష్యా ప్రయాణం

న్యాయబారి కోసం కాదని శ్రీ మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ

మొండి వ్యా[illegible] సమ్మక పైన చికిత్స కలుగు. వాడి[illegible] ద్వారా వ్యాధిని [illegible] యింతు[illegible] లాపూన్ ప్రోడక్ట్సు, గుంటూరు-1. ఫోను 59[illegible] సాయంత్రం 10 నుండి 12 వ తేదీవరకు [illegible] హోటల్ హోస్పిటల్ రోడ్, మద్రాసు-3 యందు బసచేయుదురు. సంప్రదించండి.

దండకారణ్య-బలంగిర్ - కిరిబురు

రైల్వేప్రాజెక్టులు, వాల్తేరు

టెండరు నోటీసు

నెం. [illegible]/33/62/5-12-62

"వాల్తేరుడివిజన్ [illegible] మార్గంలోని యూనియన్ కోయలసిన మట్టిపని కిలో (671 లక్షల ఘ. అ. మట్టిపని) అనుభవముగల కం. టాక్టర్లు నుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు తేదీ 22-1-63 నాడు 3 గంటలవరకు అందుకొనబడి, వాటిని అదేరోజు చీఫ్ ఇంజనీరు, డి.కె.కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరువారి ఆఫీసులో నాడు 3-30 గంటలకు తెరవబడును.

పై పనులకు సంబంధించిన కంట్రాక్టు షరతులతో కూడిన టెండరు ఫారములు కలిగి కాలసినవారు చీఫ్ కెమిస్టు, డి.కె.కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరువారి ఆఫీసు నుండి నిర్ణీత మొత్తం చెల్లించి పొందవచ్చును.

పనికై డిపాజిటు చేయవలసిన ధరావతు సొమ్ము: రు. 20,000/-

జనరల్ మేనేజర్,
డి.కె.కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు. RS

భూమిశిస్తు చట్టం సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

ప్రతిపక్ష సవరణల తిరస్కృతి: సభ్యుల విమర్శలకు ఆర్థికమంత్రి సమాధానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 8:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు భూమిశిస్తు అదనపు విధింపు) సెస్సులు మార్పు (సవరణ) బిల్లును ఆమోదించారు.

బిల్లును సడిపిన ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రెండు సవరణలను ఆమోదించారు.

అవి: (1) రేట్లు నిర్ణయించి, గెజెట్ ప్రకటన అనంతరము అప్పీలు చేసుకొనే వ్యవధిని 30 రోజులనుండి 45 రోజులకు పెంచుటకు (2 జిల్లా గెజెట్‌లలో ప్రకటనతోపాటు ఆ ప్రకటనను రాష్ట్ర గెజెట్‌లోకూడా ప్రకటించాలనే దానిని సంబంధించి వున్నాయి.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

సభ మధ్యాహ్నం 3 సమావేశము అయినప్పుడు బిల్లులో నీటివసరుల వర్గీకరణకు సంబంధించిన 4 వ క్లాజుపై చర్చ జరిగింది. ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన అనేక సవరణలను సభవారు మూజువాణి ఓటుతో నిరాకరించారు.

ఈ క్లాజుపై జరిగిన చర్చలో యు. డి. ఎఫ్. నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి భూమికి రిజర్వుకు ఇరిగేషన్ వసరు రిజర్వు కు తేడా, వుండాలని వాదించారు. భూమిశిస్తు సంస్కరణలు లేకుండా అడ్డదిడ్డముగా పెంచడము వాంఛనీయముగాదని అన్నారు.

శ్రీయుతులు ఎ. వెంకటేశ్వరరావు, యన్. వెంకటస్వామి, వావిలాల గోపాలకృష్ణయ్య, వెల్లంకి వేంకటేశ్వరరావు, టి. కె. ఆర్ శిర్మ, పి. వి. శివయ్య, మరికొంగర బిల్లులో ఉన్నవాటిని సవరించిన కనీసవరేటుకు సంబంధించిన పరతును తీసివేయవలసినదని అన్నారు. అయితే, అంతకులోపు యజమానులు భూమిని అదనపు శిస్తు విధింపు నుండి మినహాయించాలన్నారు.

'కనీసము' అనే మాటను తీసివేయాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పలిపాదించిన సవరణను సభవారు 48 ఓట్లు అనుకూలముగాను 99 ఓట్లు ప్రతికూలముగా వచ్చినందున నిరాకరించారు. కమ్యూనిస్టులు, యు. డి. ఎఫ్. నేపథ్య డెమోక్రటిక్ సవరణకు అనుకూలముగా ఓటు చేశారు. స్వతంత్ర పార్టీ సభ్యులు సభలో లేరు. బిల్లుకు అనవసరిగా వారు ఉదయం సమావేశములో సభనుండి నిష్క్రమించారు.

చెరువులు, ప్రభుత్వేతర నీటి వనరులకింది అయిదు యకరాలు, అంతిలోపు భూమిని మినహాయించాలని గోరుతూ శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ప్రతిపాదించిన సవరణకు అనుకూలముగా 46, ప్రతికూలముగా 100 ఓట్లు వచ్చి కొట్టివేయబడింది.

ఆ తరువాత సభవారు 4 వ క్లాజును ఇతర క్లాజులను ఆమోదించారు. కులవృత్తి అత్యవసర పరిస్థితి తొలిగిన తరువాత జులై 1 నుండి అమలులోకి రావాలని కోరుతూ శ్రీ కె. వి. నారాయణ రెడ్డి అసలు బిల్లు క్లాజు (1) సబ్ క్లాజు (3) కు తెచ్చిన సవరణను సభవారు 41-90 ఓట్లతో నిరాకరించారు.

ఆ తరువాత సభవారు మొత్తము బిల్లును ఆమోదించారు.

అదనపు భూమిశిస్తు బిల్లుపై ఇవాళ జరిగిన చర్చలో కాంగ్రెసు సభ్యులు బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేశారు. ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రతిపక్షకనే విమర్శించారు.

శ్రీయుతులు పూలా సుబ్బయ్య, టి. కె. ఆర్. రెడ్డి, కటారి దామోదరరావు, కె. అప్పలనాయుడు, సి. హెచ్. వి. పి. మూర్తి రాజు, యస్. అప్పలనాయుడు, కె. లక్ష్మీనరసింహారెడ్డి, మహమ్మద్ ఇస్మాయిల్ పి. నరసారెడ్డి, యం. వీరారఘవరెడ్డి, కె. యల్. నరసింహారావు, శ్రీమతి అరుట్ల కమలాదేవి చర్చలో పాల్గొన్నారు.

మూడవ నిబంధన ఆమోదించిన తరువాత సభను మధ్యాహ్నం 3 గంటల వరకు సభాపతి వాయిదా వేశారు.

ఆర్థికమంత్రి జవాబు

"అదనపు భూమిశిస్తు బిల్లు చట్టము చేయడము పాపముగాదు, గుర్తార్హమైనదిగాదు. యుద్ధ కృషికి అత్యంతిరకరమైన పరిస్థితి ఇప్పట్లో పోయేది గాదని మా ప్రధానమంత్రి చెప్పివున్నారు. గనుక ప్రణాళిక అమలుకు యుద్ధ కృషికి కలదనవసరము శిస్తు చట్టము అమలు అవసరము" అని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇవాళ అదనపు భూమిశిస్తు చట్ట సవరణ బిల్లుపై ప్రథమ పఠనములో చర్చకు సమాధానము ఇస్తూ చెప్పారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

ఆర్థికమంత్రి, చిత్తూరు ఉపఎన్నిక ఫలితాన్ని గూర్చి ప్రస్తావిస్తూ దొంగ ఓట్ల చేరుపుణి జరిగిందని ఆరోపణ అన్నారని చెప్పబోగా స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ లచ్చన్న అధ్యక్షతన [illegible] సభాపతి దాని ప్రస్తావన [illegible] వారించారు.

ఆర్థికమంత్రి ప్రసంగము అయ్యాక స్వతంత్ర పార్టీ సభ్యులు కొందరు మళ్లీ ఆర్థికమంత్రి ప్రసా[illegible]నను గూర్చి ఎత్తి [illegible] సభాపతి [illegible] సమాధానము [illegible] 38 కోట్లకు మించేట్లు కనబడుతుంది. అందువలన మనము ద్రవ్యాన్ని సమకూర్చుకోవాలి. పాపము, దుర్మార్గము కాదు అది. గ్రామీణులు కొంతభారము భరించక తప్పదు.

"ఈ పన్నులన్నీ పదికోట్ల అదాయము, 16 కోట్ల అదాయము వస్తుందన్నారు. అది నిరాధారమైనది."

శ్రీ విశ్వేశ్వరరావు: మీరే తిమరు ఎంత అదాయము వస్తుందో చెప్పండి.

ఆర్థికమంత్రి: మీరు మీది తెప్పు అని వప్పుకోండి.

శ్రీ విశ్వేశ్వరరావు: మా తప్పు వప్పుకుంటామనుకోండి. మీరు చెప్పండి.

ఆర్థికమంత్రి: 'స్వతంత్ర' పత్రికలు గూర్చి లచ్చన్నగారు చెప్పారు. కొకిపిల్ల కొకికుమారుడు. చిత్తూరు ఉపఎన్నికలో ఎలా గెలిచామో మేము గెలిచారు. అందుకు ఈ శాసనమా, దొంగనోట్లా, ఏదో కారణమంటున్నారు. అదంతా అనవసరము.

శ్రీ లచ్చన్న: దొంగనోట్లు అంటున్నారు. అది అలా అనవచ్చా?

సభాపతి: ఆర్థికమంత్రి దాని గూర్చి అటువంటి ప్రస్తావన చేయవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ లచ్చన్న: ఆ మాటలను ఉపసంహరించుకోమనండి.

ఆర్థికమంత్రి: నేను ఆలోచించలేదు.

శ్రీ లచ్చన్న: ముఖ్యమంత్రిని ఈ విషయమై ఒక విచారణ జరిపించమని, ఎక్కడనుంచి ఎటువంటి మొత్తాలు ఎవరికిచ్చినవో విచారించమనండి.

సభాపతి: దాని ప్రస్తావన లేకదయచేసి కూర్చోండి.

ఆర్థికమంత్రి: వదంతులు అలా వున్నాయన్నాను. ముందు మనము ప్రణాళిక అమలుకు దేశీయ ద్రవ్యాన్ని చేకూర్చుకోవాలి. అందుకు మద్యనిషేధాన్ని ఎత్తివేయమని కొందరు అంటున్నారు. దానిని గూర్చి పరిశీలన జరుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. శాని పడికోట్లకు అమ్మకాల పన్ను అవీ పెంచి ఆదాయము వృద్ధిచేయ చూస్తున్నామన్నారు. రైతులకు చిన్న నీటివనరులు బాగుచేయించమని కొందరు అన్నారు. వీటికోసము 24 కోట్లు [illegible] వస్తాయి. [illegible] గూడా ఖర్చు పెడుతున్నాము. [illegible] చిడుముకోవము ఖర్చుపెట్టము.

'శ్రీ గోవిందవారు [illegible] దాకా ఈపన్నులన్నీ వస్తుందన్నారు. నిరాధారమైనవనుట. తోడాం సెటిల్ మెంటు గూర్చి, కొన్ని పర్దాబాటు గూర్చి గూడా వారు చెప్పారు. ఇందులో కృష్ణాజిలాలో కొంత తిక్కువ రేట్లు విశాఖపాంతములో కొద్దిగా హెచ్చు అయినవనుట వాస్తవము. ఇక్కడ తిక్కువ అయింది పెంచడమూ, అక్కడ హెచ్చు అయింది పర్దాబాటు చేశామని, అందుకు వుత్తర్వులు చేశామని రెవిన్యూమంత్రి చెప్పారు. శ్రీ జలగం వెంగళరావు (ప్రభుత్వము ఈ శిస్తు శాసనములో అదాయము పెంచడానికి గల కారణాలను బలపరుస్తూ చక్కగా మాట్లాడారు. అందుకు వారికి ధన్యవాదాలు. 30 వేల యకరాలపైన అయకట్టు భూములకు అన్యాయము చేశామని, చిన్న రైతులకు కింద, వంశోద్ధార మున్నగువాటి కింద తగ్గిపోయిందని అంటున్నారు. తగ్గి వదని వారికి దుగ్ధగావున్నదా? చాలీచాలకుండా నీటివసతివున్న చెరువులకు స్థిరమైన నీటివసతికల ప్రాజక్టులకు వ్యత్యాసాలను చూడకపోతేఎట్లా? భూసారాన్ని బట్టి చేయాలని లచ్చన్నగారు అన్నారు. తిరాల నిర్ణయము ఇవన్నీ చూసే జరిగింది. సెటిల్ మెంటు చేసేటప్పుడు భూసారము, నీటివనరు, రాస్తాలు, రోడ్లు, మార్కెట్లు అన్నీ చూసే చేస్తారు.

శ్రీ లచ్చన్న: 50 యకరాలలోతిరాలు గురించకపోవడానికి కారణము చెపుతారా?

ఆర్థికమంత్రి: రీ సెటిల్ మెంటు చేయడానికి పట్టేళ్లు పడుతుంది. పన్నుల విచారణ సంఘం వారుచేసిన సూచనలు ఇందునిమిత్తము అయిదారుకోట్లు ఖర్చు చేయవలసి వస్తుందని అన్నీ చూసి రిసెటిల్ మెంటు అనవసరమని ప్రభుత్వం నిర్ణయించింది.

ఒకటినుండి అయిదు తిరములను ఒకటిగా చేశారేమని అన్నారు. ప్రతి తిరానికి వేరువేరుగా పెట్టాలని వారి వుద్దేశ్యమనుకుంటాను. ఒకటి నుంచి అయిదవ తిరమువరకు రు 20 నుంచి రు 24 వరకు రేటు వున్నది. అన్నితిరాలకు ఒకేవిధముగా వుండదు. 22, 23 ఆ రకముగానే వుంటుంది. 1 నుంచి 5 తిరములవరకు ఒక విధముగానే హెచ్చింపుకు గురి అవుతుం దనుకోవడము పొరపాటు.

శ్రీ లచ్చన్న: కనీసమేస్తుమాట?

ఆర్థికమంత్రి: ఇప్పుడు చేసిన వర్గీకరణగాక కొన్ని కొత్త వర్గీకరణలు చేయమని కొందరు సూచించారు. కొన్ని చెరువులను పరిపాలనా సౌకర్యము కోసము చేర్చారు. అజమాయిషీలక్రింద పెట్టవంతమాత్రాన చేతర్గీకరణ ఇమ్మనడము భావ్యముకాదు. శ్రీ వావిలాల వారు ఇది శాస్త్రీయమైన చర్య కాదన్నారు. ఈ అత్యవసర పరిస్థితి కొద్దిమాసాలలో పోయేదికాదు. ఇది ఇంతలో పోయేదిగాదని శ్రీ శేషావతారము చెప్పింది నిజమువారు. శ్రీ మూరి రాజు ఈ పరిహారము ఇచ్చినందుకు ప్రభుత్వాన్ని బలపరుస్తూనూటూ దేనందుకు పంతాలు ఇగిరుచేయవలసివచ్చె కిన్నిత్తి చూడకుండా మనము మన సరిహద్దు లను బలపరచుకోవాలి. పీల్చుకుపోవ్యవధికి వాలంటు గా జాలకో రెండు మూడు కోట్లు పెంచుకోవచ్చు. ఇప్పటికు మొదటికన్నా శిస్తు హెచ్చింపు వల్ల తి మా ర్చుటకు ప్రభుత్వానికి అధికారాన్ని కలెక్టరుకు ఇచ్చారు. వారి పరిపాలనా బాధ్యతలకు అప్పీలుకు అధికారము ఇచ్చారు. దానికి మరి లచ్చన్నగారు అక్షేపణ చెబితే ఎల్లా?

శ్రీ లచ్చన్న: కోర్టులకు అధికారం ఇవ్వమన్నాము.

ఆర్థికమంత్రి: కోర్టులకు అధికారము ఇవ్వడము అనవసరము. ఎవరు అధికారములో వున్నా ఆపని మంచిదికాదు. శ్రీ పులి వెంకటరెడ్డి నెల్లూరు ప్రాంతాలలో మెట్టగా తులకనులు చెప్పారు. మెట్ట గా తులకు వుండేసమస్యలు కొన్ని తగ్గించి ఒక విధమైన హెచ్చింపు పెట్టాము. 75% నుంచి 25% కు తగ్గించడము బహుశా సాధ్యము కాదు. వుత్పత్తి పెంచాలని శ్రీ పూలా సుబ్బయ్య చెప్పారు. పెంచాల్సిందే. వరసారెడ్డిగారు బిల్లును బలపరుస్తూ చక్కగా చెప్పారు. ధన్యవాదాలు. శ్రీ కె. యల్. నరసింహారావు దీనివల్ల వచ్చే ఆదాయము గూర్చి వూహాలలో పరిమితిగా లేలుతూ ప్రసంగించారు. ఇవన్నీ సెలెక్టు కమిటీలో మాట్లాడివే. అప్పుడువారంతా కొన్ని తప్పకున్నారు కమ్యూనిస్టులు, స్వతంత్ర పార్టీవారు గూడా.

శ్రీ లచ్చన్న: మేము వప్పుకున్నామనడము తప్పు. మేము వప్పుకోలేదు.

ఆర్థికమంత్రి బిల్లుకు వప్పుకున్నారని అనలేదు. కొన్నింటికి వప్పుకున్నారని అన్నాను.

శాసనసభనుంచి స్వతంత్ర పార్టీ సభ్యుల నిష్క్రమణ

అదనపు శిస్తు సవరణ బిల్లుకు అసమ్మతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 8:

అదనపు భూమిశిస్తు బిల్లుపై ప్రథమ పఠనము ముగిశాక బిల్లును పరిశీలక సంఘానికి పంపాలనే తమ ప్రతిపాదనను తిరస్కరించాక స్వతంత్ర పక్షసభ్యులు శ్రీ గొరులవన్న నాయకత్వాన సభనుంచి నిష్క్రమించారు.

ఈ బిల్లు కొత్త ప్రాతిపదికన తయారుచేసినందున దీనిని ప్రజాభిప్రాయానికి, న్యాయవాదుల ప్రతిపాదనకు, పరిశీలక సంఘానికి పంపాలనే ప్రతిపాదనకూడా ప్రభుత్వము అంగీకరించనందున సభనుంచి తమ తమవారు వెళ్ళిపోతున్నారని శ్రీ గౌరు లచ్చన్న ప్రకటించారు. శ్రీ లచ్చన్నతోబాటు 12 మంది స్వతంత్రి సభ్యులు సభనుంచి బయటకు వెళ్ళిపోయారు.

పరిశీలక సంఘానికి పంపాలనే లచ్చన్నగారి ప్రతిపాదనకు అనుకూలముగా 18, ప్రతికూలముగా 111, తటస్థముగా 28 ఓట్లు వచ్చినందున అది తిరస్కరించబడినదని, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటించారు. మరి ఓ. ఎం. ఆర్ ప్రభుత్వముతో యు. డి. ఎఫ్ డెమోక్రటిక్ ఫ్రంట్ సభ్యులు కలిసి వోటు కొట్టారు.

కమ్యూనిస్టు సభ్యులు తటస్థముగా వున్నారు. సవరణకు అనుకూలముగా వోటు చేస్తే పొత్తిగట్టమే అమలుఅయ్యేసమాదము వుంది గనుక యిందువల్ల వచ్చే పరిహారము రైతులకు లభించడానికి తాము తటస్థముగా వున్నామని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు కమ్యూనిస్టు పక్షము తరఫున చెప్పారు. శ్రీ వావిలాల గూడా తటస్థముగానే వున్నారు.

ద్వితీయ పఠనములో 3 వ సెక్షన్‌కు శ్రీ సెల్వరాజు విశ్వేశ్వరరావు సవరణ ప్రతిపాదిస్తూ—"10 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్నవారికి అదనపుశిస్తు వర్తించని పక్షములో" అని యిచ్చిన సవరణపై ఓటు తీసుకోగా సవరణకు అనుకూలముగా 39 ఓట్లు ప్రతికూలముగా 49 ఓట్లు వచ్చాయి. అందువల్ల ఈ సవరణ వీగిపోయిందని సభాపతి ప్రకటించారు.

మూడో నిబంధనలో నూటికి 75 వంతులు బరువులు 50 వంతులు అని శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రభృతులు తెచ్చిన సవరణకు అనుకూలముగా 39 వ్యతిరేకముగా 100 ఓటు వచ్చి సవరణ వీగిపోయింది. ఇందులో కమ్యూనిస్టులు యు. డి. ఎఫ్ డెమోక్రటిక్ ఫ్రంట్ సభ్యులకలసి వోటు చేశారు.

శాసనసభ కార్యదర్శికి శ్రీ లచ్చన్న లేఖ

[illegible] స్వతంత్ర పక్షం నాయకులు శ్రీ జి. లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శికి క్రిందివిధంగా లేఖ వ్రాశారు: ప్రస్తుతపు 1962 ఆంధ్రప్రదేశ్ అదనపు భూమిశిస్తు సవరణ బిల్లు అసలు చట్టాన్ని మేరగు పరచేదికాగు వివిధ గ్రామీణ అభివృద్ధికరమైనదికాదు. గ్రామీణుల కష్టసుఖాలకు ఉల్లంఘించబడినదిగా మేము ఎంగుచేతనంశే ఈ బిల్లు బూళా క్రింద ప్రతిపాదించిన విధంగా సవరణలన్నీ కల్పించకుండానే చట్టములోని అసలు పన్ను ప్రతిపాదనల ప్రాథమిక వ్యాగ్రహ నే మార్చడానికి యీ సవరణ బిల్లు ప్రతిపాదిస్తున్నది.

నిన్ని ఇగిగేసిన వనరు వర్గీకరణ, వాటి క్రిందకు వచ్చే అయకట్టు, తిరములకు సంబంధించిన వివరాలనే నా కనీసము సభ్యులకు తెలియ జేయకుండా పలసారుగా విజ్ఞప్తులు చేసినప్పటికి ముఖ్యమైన యీ పన్ను చర్చపై తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు సభ్యులకు అవసరమయిన సమాచారాన్ని అందజేయకుండా యీ సవరణ బిలు సు ఆదరాబాదరా ఆమోదింపజేయ చూస్తున్నారు. ఈ పద్ధతిను నే ఏమైనప్పటికీ యీ బిల్లును సెంటనే ఆమోదింపజేయాలనే ప్రభుత్వ కృతనిశ్చయము స్పష్టపడుతున్నది.

నేనూ గురుకిమురుకి [illegible] ఎప్పుడైన పరిస్థితి తొలగిపోయే వరకు ప్రజలు స్థిరీకరణన్ని కోర్చుకుండా చూడ వేండు కు కి అపలు సవరణనే వుంచేందుకు, ప్రతిపాదించబడిన ఎవరిణను అవామతులో వుంచేందుకూ చేసిన ప్రతిపాదనకూడా నిరాకరించి త్రోసివేయబడినది. పరిశీలక సంఘానికి పంపాలన్న సవరణకూడా త్రోసివేయబడినది.

అపలు చట్టములోని ప్రాథమిక లక్షణాలను మార్చేటట్లు ప్రధాన సూత్రాలకు స్వతంత్రపార్టీ వ్యతిరేకంచింది. ప్రతిపక్షాలు ఎన్ని ప్రతిపాదనలు చేసినా లెక్కచేయకుండా యీ బిలును వెంటనే ఆమోదింపచేయాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకున్నట్లు కనపడుతున్నందున, సభా కార్యక్రమాలలోను చర్చలోను పాల్గొనడము వల్ల ఏ మాత్రం ప్రయోజనం కుందనని స్వతంత్రపార్టీ సభ్యులు ఎంచి, నిరసనగా మేము సభనుంచి నిష్క్రమించవలసి వచ్చింది."

పంచాయతీ సభ్యుల గడువు పొడిగింపు

హైదరాబాద్, డిసెంబరు 8: ఆంధ్ర ప్రాంతములోని పంచాయతీ సభ్యుల పదవీకాలమును 1963 డిసెంబరు 31వరకు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ సర్కారు వుత్తర్వులిచ్చారు.

పంచాయతీ సభ్యుల పదవీకాలమును 1964 జూలై 1 వరకు పొడిగించే పద్ధతులున్న గ్రామపంచాయతీల బిలు శాసనసభ యింకనున్నందున ఈ వ్యవహారము తేలకుండింది. పంచాయతీలకు 1959 లో ఎన్నికలు జరిగాయి. మామూలుగా 1962 మే లో ఎన్నికలు జరగాల్సివుంది కాని ప్రభుత్వము వారి పదవిని 1962 డిసెంబరు 31 వరకు పొడిగించి వున్నారు.

సెంట్రల్ ఎక్సైజ్ & కస్టమ్స్ కలెక్టర్
వారి కార్యాలయం: కస్టమ్స్ హౌస్, పాండిచ్చేరి-1.

వేలము అమ్మకము

పట్టుకోవబడినట్టియు, యివగు క్లెయిము చేయనట్టియు, [illegible], నూలు వస్త్రాలు, రెడీమేడ్ ఉడుపులు, టైమ్ పీసెస్, ప్రవర్తనంలోని బంగారు, కెమికల్ ధర్మామీటర్లు, స్టెథస్కోప్ మెడికల్ ఇన్‌స్ట్రుమెంట్లు, సైలాన్ బనియన్లు, పనిముట్లు, ఎలక్ట్రికల్ పరికరములు (ఇండస్ట్రియల్ మరియు యితర రకములు) బాల్ బేరింగులు, ఓగల్ పంపు మరియు దాని విభాగములు, వగైరాలు బహిరంగ వేలములో పాండిచ్చేరి కస్టమ్స్ హౌసువద్ద 1962 డిసెంబరు 17 వ తేదీనను అవసరమైన మరుసటి దినమునందును ఉ॥ 9 గం॥నుండి మ॥ 12 గం॥ వరకున్ను, మ॥ 2 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకున్ను విక్రయింపబడును.

ఇతర వివరములు, పరికరముల పూర్తి పట్టీ, విక్రయించే పరికరముల జాబితా తనిఖీ వేళలు, స్థలము, వగైరాలు కావలసినవారు కస్టమ్స్ హౌసు నుండి ఆఫీసు పనిగంటలలో యేనాడైనా పొందవచ్చును.

DA-490(2)/62



మీ ఆర్థిక స్థితిని పొదుపులతో బలపరచి, దేశపు అవసరానికి నిలువ చెయ్యండి.

దేశానికి ముప్పు వాటిల్లిన ఈ సమయంలో మీ స్వంత పొదుపరితనమును మీ వంతు బలపరచండి. పొదుపు, నిలువ చారీ ఎత్తున ఈ పథకానికి తోడ్పడం చేయగలవు. ఇండియన్ బ్యాంకు లిమిటెడ్, ఇండియా అంతటా వ్యాపించిన తమ 140 శాఖలలో స్నేహపూర్వక అధికారులచే నడుపబడి, మీ అవసరములకు తగినట్లు డబ్బు నిలువ చేయడంలో గల వివిధ బ్యాంకు పథకములను వివరించగలదు.

వివరములు మా ఆఫీసులలో పొందనగుము.

THE INDIAN BANK LIMITED

ఇండియన్ బ్యాంక్ లి.,
(స్థాపితం: 1907)
రిజిస్టర్డ్ ఆఫీసు: ఇండియన్ చేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు-1.
జి. ఎస్. సుందరం, సెక్రటరీ.

SISTA'S-18-2-72

పాసినకాళ్ల బాధనుంచి త్వరగా బయటపడండి



అమృతాంజన్ లిమిటెడ్ వారి
డెర్మల్ ఆయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్ 14/15, లజ్‌చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

కాలివేళ్లమధ్య వగిలినచోట్ల అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును రాసి బాధను త్వరగా పూర్తిగా పోగొట్టుకోండి. తడిగా సూక్ష్మజీవులతో వుండే నేలమీద తిరగడంవల్ల కాళ్లు పాస్తాయి. అది మీకు తరచుగా వస్తూవుంటే, అటువంటి నేలమీద నడిచేముందు మీ కాళ్లకు అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును రాసుకొని నడవండి. అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో ఉంచుకోండి. అది తామరకూ గజ్జి దురదలకుకూడా పనికివస్తుంది.

SWT.AM/D 1739

టెండరు నోటీసు నెం. 12

సెంట్రలీ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, మిలిటరీ ఇంజనీరింగ సర్వీసు, రైల్వేలు, స్టేట్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, వగైరాలు యీ ప్రాజెక్టు నకు చెందిన అమోదించబడియున్న కంట్రాక్టర్ నుండి సింథటిక్ ఎనామెల్ ప్రాజెక్టు-ప్యాక్టరీ సైట్, హుకట్‌పల్లి (హైదరాబాద్ సిటీ శివార్లు) యందు యీ క్రింద తెలిపిన పనులు, కవరుమీద సీలు వేసిన టెండర్లను ప్రాజెక్టు యింజనీరు వారి చేత కోరబడుచున్నవి.

క్ర॥ నెం॥	పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	నెల్లించవలసిన ఎర్నెస్టు మొత్తము	పనిపూర్తి చేయవలసిన కాలము
		రు.	రు.	రు.	
1.	అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్—అదనపు భాగం కట్టడము ఆర్. సి. సి. పైల్ పునాదులపై ...	2.40 లక్షలు	15/-	6,000/-	రెండు నెలలు

కంట్రాక్టర్లు ఇటువంటి రకమైన భారీ కట్టడము పనులయందు లోగడ అనుభవము గడించియుండవలెను. ఇటువంటి పనులు చేయుగల కంట్రాక్టర్లు లిస్టులో పైన తెలిపిన డిపార్టుమెంటులందు నమోదై యుండవలెను. అర్హత స్థితి సురించియు, యిట్టి పనులు చేయుటలో గల సామర్థ్యమునుసురించియు, టెండరుగా తగునైన ఆధారములు, సర్టిఫికేట్లు (మార్కెటుకు కవరులో వుంచి) టెండరు డాక్యుమెంట్లతో పంపవలెను.

టెండర్లతో పనికి సంబంధించిన చైట్స్, ప్లాన్ పైభాగములు, ప్రణాళికలు, పరిమాణము స్టేటుమెంటు, వర్కింగు డ్రాయింగులు వగైరా వివరములు జతపర్చి పంపవలెను.

టెండరు డాక్యుమెంట్ల పూర్తి సెటు బ్లూప్రింటు మరియు అవసరమైన యితర వివరములతోను పాండిగోదావారు సెట్టు ఒకటికి రు. 15/- (తిరుగు జమురాదు) వంతున యీ పని దినములలోనైనను 24-12-62 తేదీవరకు ఉ॥ 10-30 నుండి సా॥ 3-30 వరకు రొఖముగా చెల్లించి, హైదరాబాద్, గాంధీభవన్, నందలి ప్రాజెక్టు ఆఫీసునుండి పొందవలెను.

టెండర్లతో టెండరు నోటీసులో వివరించిన ప్రకారము ఎర్నెస్టు సొమ్ము జతపర్చి పంపవలెను.

టెండర్లు 28-12-62 తేదీ సా॥ 3-30 గంటలవరకు అందుకొనబడి, అదే దినము(28-12-62) న సా॥ 4 గంటలకు తెరవబడును.

గాంధీభవన్,
హైదరాబాద్ ఎ.పి.,
26-11-62.

భారీ ఇండియన్ డ్రగ్స్ / ఫార్మస్యూటికల్స్ లి॥
(టి. వీరనాథ్‌రావు)
ప్రాజెక్టు ఇంజనీర్.

హాయిగా, మెల్లమెల్లగా ఊగుతూ విశ్రమించండి. ఆ ఊపులో రాగల మెత్తదనం అలసి సొలసి వున్న మీ అవయవాలకు హాయిని చేకూర్చగలదు. సొంపైన ఆ వాంపు చూడగానే ఒక్కసారి దానిలో పడుకోవాలనిపిస్తుంది. మెత్తని కాన్‌వాస్ వట్టం మీ శరీరాన్ని హత్తుకొని మీకు ఎంతో హాయిని చేకూర్చగలదు. సుఖాన్నిచ్చి, ఆనందం కలిగించడమేగాక ఉక్కు గొట్టాలతో తయారుచేయబడిన ఈ ఊగుడు పడక కుర్చీలు మడత పెట్టడానికి వీలుగా వున్నందున, మీ ఇంటిలో చోటును మింగివేయవు. ముందు పెట్టే ధరలో నేమి, తర్వాత పెట్టే ఖర్చులోగాని తక్కువ కనుక డబ్బు చాలా ఆదా కాగలదు. దృఢంగా నిర్మించబడి సందున అనేక ఏళ్ల తరబడి మన్నగలవు.

A CRADLE OF COMFORT



రు. 18.00
(అమ్మకం పన్ను మరియు స్థానిక పన్నులు అదనం)

శ్రేష్ఠమైన గుణాల ప్రోవు

★ ప్రతి లోహపు భాగానికి దాస్వరపు పూతపూసి, వాతావరణంలోని ఎగుడు దిగుడులను తట్టుకొనగలిగేటట్టు ఎనామెల్ రంగువేసినందున తుప్పు ఎంతమాత్రం పట్టదు.
★ దృఢంగావుండి, చిరగని కాన్వాస్ అనేక అందమైన రంగులలో దొరకును.
★ మడతపెట్టే పద్ధతి పేటెంట్ చేయబడిన ప్రత్యేకత.
★ తడిగుడ్డతో తుడిస్తే చాలు. దాని తళుకుతనం వుండగలదు.

క్రోమ్‌లైట్ ఉక్కు గొట్టాల మడత కుర్చీల ప్రత్యేకత ఇదే.

CROMELITE MANUFACTURING

ఉత్పత్తిదారులు:
క్రోమ్‌లైట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
డి-35, ఇండియా ఎక్స్‌పోజ్ ప్లేస్, కలకత్తా-1

డిస్ట్రిబ్యూటర్లు: మె॥ మహమ్మద్ [illegible] ప్రైవేట్ లిమిటెడ్, 7/8, మౌంట్ రోడ్, మద్రాసు-2. * మె॥ జనరల్ రేడియో అప్లయన్సెస్

'భావి నాయకత్వ స్థానానికి యువజనం అయత్తమవాలి'

ఆంధ్రవిశ్వవిద్యాలయ పట్టభద్రుల స్నాతకోత్సవంలో శ్రీమతి విజయలక్ష్మి ఉద్బోధ

చైనాపై మనకు విజయం తథ్యమని హామీ

(స్వకీయ విశేషము) విశాఖపట్నం, డిసెంబరు 8:

"దేశానికి ముందుందు నాయకత్వం వహించగల విధంగా యువజనులు తమను తాము తీర్చిదిద్దుకోవాలి. విశ్వవిద్యాలయ విద్యావిజ్ఞానాలు ఇందుకు తోడ్పడుతాయి. సుస్థిరమయిన ఆర్థికవ్యవస్థలో, స్వేచ్ఛా సౌభాగ్యాలలో వర్ధిల్లే భారతావని నిర్మాణానికి అవసరపడవలసిన అవరోధాలు సంభవించవచ్చు. అయినా ఇప్పుడు డిగ్రీలు, డిప్లొమాలు, తీసుకుంటున్న మన యువజనులు ఏమాత్రం నిరాశచెందరాదు. బాధ్యతలు నెత్తినపేసుకునేందుకు సిద్ధపడాలి" అని మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేటి సాయంత్రం ఆంధ్ర విశ్వవిద్యాలయం 36 వ స్నాతకోత్సవ ప్రసంగంచేస్తూ యువజనులకు ఒక విజ్ఞప్తి చేశారు.

భాషాన్నలకు (శ్రీ కవిగోళ్ అధ్యక్షతన వహించారు. శ్రీమతి పండిట్ రాష్ట్రపతిగా ఆమె ప్రసంగాన్ని విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుడు శ్రీ ఎ. యల్. నాగాయణ చదివారు. శ్రీమతి పండిట్‌కు ఆమె పరోక్షంలో గౌరవ డిగ్రీ "డాక్టర్ ఆఫ్ లెటర్స్" ప్రదానంచారు.

శ్రీ ఎ. యల్. నారాయణ తమ నివేదికలో ఇలా తెలిపారు.

"చైనా దురాక్రమణకు గురియై దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన తరుణంలో ఈ స్నాతకోత్సవం జరుగుతున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి అధ్యాపకవర్గం కలిసి రు. 4రు వేలు రితుబిధికి ఇస్తారు."

"విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం తదితర సంస్థలు కలిసి ఈవిధంగా సహాయం అందజేశాయి. శాస్త్రవిజ్ఞానం పెట్రోలజీ కోర్సుల అభివృద్ధికి సామగ్రి అమర్చుకు రు. 14.45 లక్షలు, పుస్తకాలకు రు. 2.7 లక్షలు, ప్రెస్సుకు రు. 181 వేలు, గ్రామీణ విద్యల బోధించే శాఖ భవనానికి రు. 99 వేలు."

"ఈ ఏడాది మూడు మహిళా కళాశాలలు ప్రారంభ వెలిశాయి. బాబ్బిలిలో శ్రీరంగారావు కళాశాల కూడా ఈ నెలలో ప్రారంభమయింది."

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ స్నాతకోత్సవ ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు.

"జాతీయజీవనంలో ప్రస్తుతం ఒక పెద్ద సవాలు ఎదురైనది. ఈ పని ఆలస్యం కారు. విద్య ముగించుకుని వచ్చినవారు ఆడుగు పెట్టుతున్నారు! వారిని ముఖ్యమయిన నిర్ణయాలను ఈ వాడు చేయవలసివున్నది. వీటిప్రభావం మీ జీవితాలపై కనుపించగలదు. గత వారాలుగా సంభవించిన సంఘటనలు దేశాన్ని పూపివేశాయి. చైనాతో పోరాటంలో కొన్ని సైనికపన్నాలు జరిగాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదసమయంలో కొన్నిమార్పులు, పరుగాట్లు, చేసుకోవలసిన స్థితి ఏర్పడుతున్నది."

"మనది ప్రపంచంలోకల్లా పెద్ద ప్రజాస్వామ్యం. అన్ని జేశాలతో స్నేహమే మన విదేశవిధానం. సైనిక కూటాలలో చేరరాదన్న మన పంథానా మొదటా కొంచెం అర్థం చేసుకోలేదు. కాని ఆర్థిక, పారిశ్రామిక పునర్నిర్మాణం ప్రారంభించి సహాయం అడుగగా అన్ని వైపులనుంచి రాసాగింది. మనం ఎవరికీ శత్రువులం కామని వారంతా గ్రహించారు."

"చైనాతో సమాలోచనం సాధ్యపడలేదు. మనలను వెన్నుపోటు పొడిచింది. మనరక్షణ ధారపోసి దేశాన్ని రక్షించుకోవలసివున్నది. మనకు విజయం తథ్యం. దేశం నేడు మేల్కొన్నది. ఒక మహాశక్తి విజృంభిస్తున్నది. నియంతృత్వవాదం మనలను నాశనంచేయలేదని ఋజువు చేయడానికి కంకణం కట్టుకున్నాం. ఈవాడు మనం ఎదుర్కొనేది సైనిక దండయాత్రే కాదు. మన జీవన విధానాన్ని, వ్యవస్థను, నాశనం చేయదలిచే రుష శత్రువును త్రిప్పికొట్టడంలో నిమగ్నులమైనాము. భారత్‌ను అవమానపరచి, ఓడించి, ఆసియా, మొత్తాన్ను పొందాలని మనశత్రువు భావిస్తున్నాడు. కాని ఒక మహా పాత్రాజ్యవాద శక్తినే నిర్మూలించవలసివున్నది. వీటిప్రభావం మీ జీవితాలపై కనుపించగలగ